Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13] AMARAVATI, MONDAY, 20th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2023.

### L. A. Bill No. 13 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ADVOCATES' WELFARE FUND ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1). This Act may be called **the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Act, 2023**. Short Title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by Notification, in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (hereinafter referred as to the Principal Act), after section 12A the following section shall be inserted, namely:- Insertion of section 12B. Act No. 33 of 1987.

**"12B. Printing, Custody and Distribution of Andhra Pradesh Advocates' Welfare Fund Stamp,-** (1) There shall be printed or cause to be printed by the Commissioner and Inspector General of Registration and Stamps, Andhra Pradesh, Amaravati, in such manner as may be prescribed, superscribed in Telugu language as "Nyayavadula Sankshema Nidhi" each of the value of twenty rupees

through Government Security Printing Press, on an indent placed by the Andhra Pradesh Advocates' Welfare Fund Committee in such form as may be prescribed.

(2) Every Interlocutory Application, Miscellaneous, Revenue Petitions and Criminal Miscellaneous Petitions, filed by Advocates, before any Court, Authority, Tribunal, Quasi Judicial Authorities, Forum or Commission, including the Interlocutory Applications and petitions filed by the Law Officers, appearing for the State and Central Governments and their instrumentalities, shall be affixed with the Stamp worth of rupees twenty and no such Interlocutory Application or Petition shall be valid or accepted without such Stamp.

The subscription received on such stamp shall be credited to the Account of the "Subscription to the Andhra Pradesh Advocates' Welfare Fund" to be opened separately for the said purpose.

(3) The person or authority receiving an Interlocutory Application or Petition shall forthwith, effect cancellation of the stamp by punching out the same.

(4) The custody and distribution of Stamps shall be with the Andhra Pradesh Advocates' Welfare Fund Committee and distribution of the Stamps shall be through recognized Bar Associations."

Amendment of section 13

**3.** In the Principal Act, in section 13, -

(i) for sub-section (2), the following shall be substituted, namely,-

"(2) Every application for recognition and registration shall be accompanied by the common bye-laws, framed by the Bar Council, together with the list containing the names of office bearers as well as members of the Association with their enrolment number, address, age and mobile number. The Bar Associations shall make necessary Amendments to the bye-laws, whenever common bye-laws are amended by the Council.

Provided that, the Bar Associations, already recognized under sub-section (1) of section 13, shall adopt the common bye-laws framed by the Bar Council and shall make necessary amendments to the bye-laws, whenever common bye-laws are amended by the Council.

Provided further that, in case, the Bar Associations fail to adopt the common bye-laws framed by the Bar Council as amended by it from time to time, the Council can derecognize the concerned Associations, if it fails to adopt the same within the time as specified by the Council, by giving notice to that extent."

(ii) in sub-section (4), after the words "the Recognition", the expression " , De-recognition" shall be inserted.

**4.** In the Principal Act, in Section 15, in sub-section (5) in clause (a) for the words "one hundred" the words "one thousand" and for the words "two thousand" the words "five thousand" shall be substituted. Amendment of section 15.

**5.** In the Principal Act, for schedule, the following Schedule shall be substituted, namely,- Substitution of the Schedule

**SCHEDULE**

**(See Sections 9 and 16)**

| S.No. | Years of Standing | Amount Payable |
|---|---|---|
| 1. | 30 | 1,80,000 |
| 2. | 29 | 1,74,000 |
| 3. | 28 | 1,68,000 |
| 4. | 27 | 1,62,000 |
| 5. | 26 | 1,56,000 |
| 6. | 25 | 1,50,000 |
| 7. | 24 | 1,44,000 |
| 8. | 23 | 1,38,000 |
| 9. | 22 | 1,32,000 |
| 10. | 21 | 1,26,000 |
| 11. | 20 | 1,20,000 |
| 12. | 19 | 1,14,000 |
| 13. | 18 | 1,08,000 |
| 14. | 17 | 1,02,000 |
| 15. | 16 | 96,000 |
| 16. | 15 | 90,000 |
| 17. | 14 | 84,000 |
| 18. | 13 | 78,000 |
| 19. | 12 | 72,000 |
| 20. | 11 | 66,000 |
| 21. | 10 | 60,000 |
| 22. | 9 | 54,000 |
| 23. | 8 | 48,000 |
| 24. | 7 | 42,000 |
| 25. | 6 | 36,000 |
| 26. | 5 | 30,000 |

## STATEMENT OF OBJECTS AND REASONS

The members of the Andhra Pradesh Advocates' Welfare Fund are making several requests to the Welfare Fund Committee to increase the benefits, being paid under the Welfare Fund i.e., Death Benefit, Retirement Benefit and Medical Assistance, since the Welfare Fund Committee has proposed an amendment to insert of new section 12B to increase the revenue of the Fund.

In 2006, an amount of Rs.2,000/- for Life membership and an amount of Rs. 100/- for admission fees was fixed for the advocates joining into Advocates' Welfare Fund, in order to increase the revenue of the Fund to increase the benefits payable to the families of the deceased advocates and Medical Assistance to the Advocates, the Andhra Pradesh Advocates' Welfare Fund Committee has proposed an amendment for section 15 (5) (a) to enhance Fees for life membership to Rs. 5,000/- and admission fee to Rs. 1,000/- for the advocates, who joined in Advocates' Welfare Fund.

In view of the proposal to enhance the Death Benefit, payable to the families of the deceased advocates, the Committee feel it necessary to enhance, even the Retirement Benefit, payable to the advocates. Accordingly, Amendments are proposed to schedule under sections 9 and 16 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987(Act No. 33 of 1987).

In furtherance of Section 6 of the Advocates' Act, 1961 (Central Act No, 25 of 1961), which envisages that the State Bar Council shall function to promote the growth of the Bar Associations and for the effective implementation of Welfare schemes to advocate community and in order to ensure healthy atmosphere in day to day functioning of the Associations, the Bar Council of Andhra Pradesh has framed the common bye-laws to be adopted by all the Bar Associations.

In order to see that all the salient features of the said common bye- laws, especially for ensuring exercising of franchise by each member of the fraternity in only one of the Associations, though they are permitted to become members in more than one Association. Therefore, it is

necessary to make Amendment to sub-section (2) of section 13 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987, making it mandatory to adopt the common bye-laws by all the Bar Associations even to avail the benefits under the Welfare Fund. Otherwise, the very purpose of framing common bye-laws which is meant for the welfare of the advocate community will be frustrated.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Advocates'Welfare Fund Act, 1987.

This Bill seeks to achieve the above decisions.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2023 authorise the Government to issue notification in respect of matters specified therein and generally to carry out the purpose of the Act. All notifications so made which are intended to cover matters mostly of procedural nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated Legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y.S. JAGAN MOHAN REDDY,**
Hon'ble Chief Minister.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2023, మార్చి నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2023లోని 13వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెటులో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) యొక్క 12ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:- 12బీ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. 1987లోని 33వ చట్టము.

"12బీ. **ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి స్టాంపు ముద్రణ, అభిరక్షణ మరియు పంపిణీ,**- (1) విహితపరచబడునట్టి ప్రరూపంలో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ పెట్టిన ఇండెంటుపై ప్రభుత్వ సెక్యూరిటీ ముద్రణాలయం ద్వారా "న్యాయవాదుల సంక్షేమ నిధి" అని తెలుగు భాషలో పైన వ్రాయబడియుండి ఒక్కొక్కటి ఇరవై రూపాయల విలువతో అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషను మరియు స్టాంపుల కమీషనరు మరియు ఇన్‌స్పెక్టరు జనరలుచే విహితపరచబడునట్టి రీతిలో ముద్రించబడవలెను లేదా ముద్రించబడునట్లు చేయవలెను.

(2) రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములు మరియు వాటి సంస్థల తరపున హాజరగు న్యాయ అధికారులచే దాఖలు చేయబడు వ్యాజ్యకాలీన దరఖాస్తులు మరియు పిటిషన్లతో సహా ఏదేని న్యాయస్థానము, ప్రాధికార సంస్థ, ట్రిబ్యునల్, క్వాజీ న్యాయ ప్రాధికార సంస్థలు, ఫోరం లేదా కమీషనులో న్యాయవాదులచే దాఖలు చేయబడు ప్రతియొక వ్యాజ్యకాలీన దరఖాస్తు, మిసిలేనియస్ మరియు రెవెన్యూ పిటిషన్లు మరియు క్రిమినల్ మిసిలేనియస్ పిటిషన్లపై ఇరవై రూపాయల విలువగల స్టాంపును అంటించవలెను మరియు అట్టి స్టాంపు లేకుండా ఎట్టి వ్యాజ్యకాలీన దరఖాస్తు లేదా పిటిషను శాసనమాన్యతను కలిగివుండదు లేదా అంగీకరించబడదు.

అట్టి స్టాంపులపై పొందిన చందాను సదరు ప్రయోజనము నిమిత్తము విడిగా ప్రారంభించబడు "ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధికి చందా" పద్దుకు జమ చేయవలెను.

(3) వ్యాజ్యకాలీన దరఖాస్తు లేదా పిటిషన్‌ను స్వీకరించే వ్యక్తి లేదా ప్రాధికార సంస్థ స్టాంపుకు పంచింగు చేయుట ద్వారా అది రద్దగునట్లు చేయవలెను.

(4) స్టాంపుల అభిరక్షణ మరియు పంపిణీని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ చేపట్టవలెను మరియు స్టాంపుల పంపిణీ గుర్తింపు పొందిన బార్ అసోసియేషన్ల ద్వారా జరుగవలెను.".

13వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 13వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) గుర్తింపు మరియు రిజిస్ట్రేషను కొరకు చేసిన ప్రతియొక దరఖాస్తుకు సమోదు సంఖ్య, చిరునామా, వయస్సు మరియు మొబైల్ నెంబర్‌తో కార్యవర్గ సభ్యులు అదే విధముగా అసోసియేషను సభ్యుల పేర్లు కలిగివున్న జాబితాతో కలిపి బార్ కౌన్సిల్ రూపొందించిన ఉమ్మడి ఉప-నిబంధనావళిని జతచేయవలెను. ఉమ్మడి ఉప-నిబంధనావళిని కౌన్సిల్ సవరించినపుడు బార్ అసోసియేషన్లు కూడా ఉప-నిబంధనావళికి అవసరమైన సవరణలు చేయవలెను:

అయితే, 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఇప్పటికే గుర్తింపు పొందిన బార్ అసోసియేషన్లు, బార్ కౌన్సిల్‌చే రూపొందించబడిన ఉమ్మడి ఉప-నిబంధనావళిని అనుసరించవలెను మరియు కౌన్సిల్ ఉమ్మడి ఉప-నిబంధనావళిని సవరించినపుడెల్లను ఉప-నిబంధనావళికి అవసరమైన సవరణలను చేయవలెను.

అంతేకాకుండా, ఆయా సమయాలలో బార్ కౌన్సిల్‌చే రూపొందించబడి దానిచే సవరించబడిన ఉమ్మడి ఉప-నిబంధనావళిని అనుసరించుటకు బార్ అసోసియేషన్లు విఫలమైన సందర్భంలో, కౌన్సిల్ నిర్దిష్టపరచిన సమయంలోగా వాటిని అనుసరించుటకు విఫలమైనచో, కౌన్సిల్ ఆమేరకు సంబంధిత అసోసియేషన్ల గుర్తింపును నోటీసు ఇచ్చుట ద్వారా రద్దు చేయవచ్చును.".

(ii) ఉప-పరిచ్ఛేదము (4)లో "గుర్తింపు" అను పదముల తరువాత, ", గుర్తింపు రద్దు" అను పదబంధమును చొప్పించవలెను.

15వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)లోని ఖండము(ఎ)లో "ఒక వంద" అను పదములకు బదులుగా "ఒక వెయ్యి" అను పదములను మరియు "రెండు వేలు" అను పదములకు బదులుగా "ఐదు వేలు" అను పదములను ఉంచవలెను.

అనుసూచిని ఉంచుట.

5. ప్రధాన చట్టములోని అనుసూచికి బదులుగా ఈ క్రింది అనుసూచిని ఉంచవలెను, అదేదనగా,-

అనుసూచి

(9 మరియు 16వ పరిచ్ఛేదములను చూడుము)

| వరుస సంఖ్య | స్టాండింగు సంవత్సరములు | చెల్లించదగు మొత్తము |
|---|---|---|
| 1. | 30 | 1,80,000 |
| 2. | 29 | 1,74,000 |
| 3. | 28 | 1,68,000 |
| 4. | 27 | 1,62,000 |
| 5. | 26 | 1,56,000 |
| 6. | 25 | 1,50,000 |
| 7. | 24 | 1,44,000 |
| 8. | 23 | 1,38,000 |
| 9. | 22 | 1,32,000 |
| 10. | 21 | 1,26,000 |
| 11. | 20 | 1,20,000 |
| 12. | 19 | 1,14,000 |
| 13. | 18 | 1,08,000 |
| 14. | 17 | 1,02,000 |
| 15. | 16 | 96,000 |
| 16. | 15 | 90,000 |
| 17. | 14 | 84,000 |
| 18. | 13 | 78,000 |
| 19. | 12 | 72,000 |
| 20. | 11 | 66,000 |
| 21. | 10 | 60,000 |
| 22. | 9 | 54,000 |
| 23. | 8 | 48,000 |
| 24. | 7 | 42,000 |
| 25. | 6 | 36,000 |
| 26. | 5 | 30,000 |

## ఉద్దేశాలు - కారణాలు

నిధి రాబడిని పెంచడానికై సంక్షేమ నిధి కమిటీ, 12బీ అనే కొత్త పరిచ్ఛేదమును చొప్పించుటకు ఒక సవరణను ప్రతిపాదించినందున, సంక్షేమ నిధి, అనగా మరణ ప్రయోజనము, పదవీ విరమణ ప్రయోజనము మరియు వైద్య సహాయం క్రింద చెల్లించబడుతున్న ప్రయోజనములను పెంచుటకుగాను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి సభ్యులు, సంక్షేమ నిధి కమిటీకి అనేక అభ్యర్థనలను చేస్తున్నారు.

మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు చెల్లించదగు ప్రయోజనములను మరియు న్యాయవాదులకు వైద్య సహాయమును పెంచుటకై నిధి రాబడిని పెంచుటకుగాను న్యాయవాదుల సంక్షేమ నిధిలోనికి చేరుతున్న న్యాయవాదులకు జీవితకాల సభ్యత్వమునకు రూ.2,000/-ల మొత్తముగాను మరియు ప్రవేశమునకు రూ.100/-ల ఫీజు మొత్తముగాను 2006లో నిర్ణయించడమైనది, న్యాయవాదుల సంక్షేమ నిధిలో చేరిన న్యాయవాదులకు జీవితకాల సభ్యత్వ ఫీజును రూ.5,000/-లకు మరియు ప్రవేశ ఫీజును రూ.1,000/-లకు పెంచుటకై 15(5)(ఎ) పరిచ్ఛేదమునకు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ ఒక సవరణను ప్రతిపాదించినది.

మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు చెల్లించదగు మరణ ప్రయోజనమును పెంచుటకు చేసిన ప్రతిపాదన దృష్ట్యా, న్యాయవాదులకు చెల్లించదగు విరమణ ప్రయోజనాన్ని సైతం పెంచవలసిన అవసరమున్నదని కమిటీ భావిస్తున్నది. ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987 (1987లోని 33వ చట్టము)లోని 9 మరియు 16 పరిచ్ఛేదముల క్రింద అనుసూచికి సవరణలను ప్రతిపాదించుట జరిగినది.

న్యాయవాదుల సంఘాల ఎదుగుదలను ప్రోత్సహించుటకు మరియు న్యాయవాదుల సమాజానికి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేయుటకు మరియు అసోసియేషన్ల రోజువారీ పనిలో మంచి వాతావరణం ఉండేటట్లు చూడడానికిగాను రాష్ట్ర బార్ కౌన్సిల్ పనిచేయాలని ఉద్దేశించునట్టి న్యాయవాదుల చట్టము, 1961 (1961లోని 25వ కేంద్ర చట్టము)లోని 6వ పరిచ్ఛేదపు సంసిద్ధి కోసం అన్ని బార్ అసోసియేషన్లు అనుసరించవలసిన ఉమ్మడి ఉప-నిబంధనావళిని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిలు రూపొందించినది.

సదరు ఉమ్మడి ఉప-నిబంధనావళి యొక్క ముఖ్య లక్షణాలను, మరీ ముఖ్యంగా, ఒకటి కంటే ఎక్కువ అసోసియేషన్లలో సభ్యులుగా ఉండుటకు వారు అనుమతించబడినప్పటికీ వాటిలో ఒక అసోసియేషనులో మాత్రమే సోదర సంఘానికి చెందిన ప్రతి ఒక సభ్యుడు ఓటు హక్కును

వినియోగించుకొనేటట్లు చూడవలసియున్నది. అందుచేత, సంక్షేమ నిధి క్రింద ప్రయోజనాలను వినియోగించుకొనడానికి కూడా అన్ని బార్ అసోసియేషన్లు ఉమ్మడి ఉప-నిబంధనావళిని పాటించుటను తప్పనిసరి చేస్తూ, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987లోని 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)నకు సవరణ చేయవలసిన అవసరమున్నది. లేకుంటే, న్యాయవాదుల సమాజ సంక్షేమం కోసం ఉద్దేశించిన ఉమ్మడి ఉప-నిబంధనావళిని రూపొందించు ప్రయోజనం విఫలం కాగలదు.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987ను సవరించవలెనని నిర్ణయించడమైనది.

పై నిర్ణయాలను సాధించుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తుంది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

### ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2023 యొక్క ఖండము 1(2) నందు నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనమును నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు చేయబడిన అధిసూచనలన్ని చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.